

# Women empowerment cell Activities

## For the year 2020-2021


### 1. Sreemathi Udyogini -1 on 29-12-2020








# 2. Sreemathi Udyogini-2 on 09-01-2021



# 3. Sreemathi Udyogini-2 on 09-01-2021



# 4. International  Women's day on 08-03-2021



శ్రీ రామభక్త గెంటేల నారాయణరావు గారి స్మారక
విశిష్ట మహిళా పురస్కారం - 2021

International Women's Day

ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల
(స్వయం ప్రతిపత్తి), ఖమ్మం.
మహిళా సాధికార విభాగం (Women Empowerment Cell) & IQAC
సంయుక్త నిర్వహణలో
అంతర్జాతీయ మహిళా దినోత్సవం- 8 మార్చి, 2021

**పురస్కార పత్రం**

కుమారి **పసుమర్తి ఉషారాణి** గారికి

మహిళగా సమున్నత కృషి సల్పినందుకు, ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచినందుకు, వృత్తి పట్ల అంకితభావంతో నిబద్ధంగా పనిచేసినందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
**శ్రీ రామభక్త గెంటేల నారాయణరావు గారి స్మారక**
**విశిష్ట మహిళా పురస్కారం - 2021**
అందజేయనైనది.

తేది : 08-03-2021
స్థలం : ఖమ్మం

| | | |
|---|---|---|
| శ్రీమతి పి. అనిత | శ్రీమతి అంజని సూరిశెట్టి | శ్రీ కె.ఎస్.ఎస్. రత్నప్రసాద్ |
| మహిళా సాధికార విభాగం సమన్వయ కర్త | సమన్వయ కర్త IQAC | ప్రిన్సిపల్ |



6 | ఖమ్మం
మంగళవారం 9 మార్చి 2021

ఉమ్మడి జిల్లా వార్తలు

## మహిళాభ్యుదయమే సమాజ వికాసం

అంబేద్కర్ చూపిన బాటలో సీఎం కేసీఆర్
ఉమెన్స్ డే వేడుకల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవం

టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కోస్తున్న మంత్రి అజయ్, ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ సభలో మాట్లాడుతున్న మంత్రి అజయ్

ఖమ్మం/ ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 8: సామాజిక వికాసానికి నిజమైన కొలమానం.. మహిళాభ్యుదయమేనని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ మహనీయుడు ఆనాడే చెప్పిన మాటలను సీఎం కేసీఆర్ నేడు ఆచరణలో చూపిస్తున్నారని గుర్తుచేశారు. ఖమ్మంలోని టీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో సోమవారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తొలుత కేక్ కట్ చేసి మహిళలకు ఉమెన్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతను, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ఆదర్శ నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. పురుషులతో పోటీ పడి అన్ని రంగాల్లో ముందుంటున్న మహిళలకు అన్ని సదుపాయాలను కల్పిస్తూ, వారికి అనేక పథకాలు అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వివరించారు. టీఆర్ఎస్ జిల్లా కార్యాలయ ఇన్‌చార్జి ఆర్‌జేసీ కృష్ణ, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యురాలు బానోత్ చంద్రావతి, కార్పొరేటర్లు నీలం జయమ్మ, ఊట్కూరి లక్ష్మీసుజాత, కొత్తపల్లి నీరజ, దోరేపల్లి శ్వేత, టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొల్లు పద్మ, నాయకులు కీసర పద్మజారెడ్డి, కొంగర జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బానోత్ చంద్రావతి తదితరులను శాలువాతో సన్మానించారు.

### మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఎక్కువ

సమున్నతమైన భారతీయ సమాజ సంస్కృతిలో మహిళల్లో నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ ఎక్కువని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభివర్ణించారు. ఉమెన్స్‌డే సందర్భంగా నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన శ్రీరామభక్త గెంటేల నారాయణరావు స్మారక విశిష్ట మహిళా పురస్కారం-2021, మాతృమూర్తులకు సన్మానం, మా సందేశం వనితావాక్యం కవి సమ్మేళనం కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలందిస్తున్న 12 మంది మహిళలకు పురస్కారాలను అందజేశారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఆర్జేసీ కృష్ణ, అనిత, అనురాధ, పద్మావతి,కృష్ణవేణి, డాక్టర్ జర్పుల రమేశ్, సీతారాం, వెంకటేశ్వర్లు, మేఘమాల, లక్ష్మీకాంతం, తదితరులు పాల్గొన్నారు.





# మహిళల పాత్ర కీలకం

ఖమ్మంసహకారనగర్/ఖమ్మంమయూరిసెంటర్: మన సమాజ, సంస్కృతి ఉన్నతిలో మహిళల పాత్ర కీలకమైందని రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో శ్రీరామభక్త గెంటిల నారాయణ స్మారక విశిష్ట పురస్కారం, మాతృమూర్తుల సన్మానం, కవి సమ్మేళనానికి హాజరయ్యారు. ఆకాశంలో సగంగా, దేవతలుగా, ఇంటిని చక్కదిద్దే ఇల్లాళ్లుగా, ఉద్యోగులుగా, నేతలుగా, మాతృమూర్తులుగా అన్నింటా వీరు ప్రత్యేకమని, నాయకత్వ లక్షణాలు అధికమని ప్రశంసించారు. అనంతరం విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 12మంది మహిళలకు మంత్రి అజయ్‌కుమార్ పురస్కారాలు అందజేశారు. మహిళా అధ్యాపకుల మాతృమూర్తులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, విద్యావేత్త ఆర్జేసీ కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, అనిత, అనురాధ, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి, అధ్యాపకులు కృష్ణవేణి, జె.రమేష్, సీతారాం, వెంకటేశ్వర్లు, మేఘమాల, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలిని సత్కరిస్తున్న కలెక్టర్ ఆర్వీ.కర్ణన్

**మీ శ్రద్ధ గర్వకారణం: కలెక్టర్**

మహిళా అధికారులు విధుల్లో చూపే శ్రద్ధ జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టాలని, మిషన్ నారీ ద్వారా రక్తహీనత పరీక్షలు చేయించామని, పోషక విలువలు, ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. కరోనా కాలంలో సేవలందించిన క్షేత్రస్థాయి ఉద్యోగులను అభినందించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారితో పాటు వివిధ శాఖల జిల్లా మహిళా అధికారులను కలెక్టర్ సత్కరించారు. వ్యాసరచన పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖాధికారి సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల, జిల్లా ఉద్యానవనశాఖాధికారి అనసూయ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మాలతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శిరీష, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, సిబ్బంది, సఖికేంద్రాల బాధ్యులు పాల్గొన్నారు.



మహిళలకు పురస్కారాలు అందించి అభినందిస్తున్న మంత్రి అజయ్‌కుమార్

నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ జీస్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్

ఖమ్మం టౌన్, కల్చరల్, ఎడ్యుకేషన్

## మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ లక్ష్యం

- అన్నిరంగాల్లోనూ మహిళలకు పెద్దపీట
- మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి పువ్వాడ



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం సిటీబ్యూరో, మార్చి 8 (ప్రభన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు పాలన సాగుతుందని అన్నిరంగాల్లో మహిళలకు సీఎం పెద్దపీఠ వేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఉద్యోగుల్లో, ప్రజాప్రతినిధుల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారన్నారు. మహిళలకు రాజకీయ పదవుల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించి సమాజంలో ప్రాధాన్యత కల్పించామన్నారు. విద్య, వైద్య రంగాల్లో మహిళలకు ఉపయోగపడే విధంగా ప్రత్యేక పథకాలను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తుందన్నారు. అనంతరం పలు రంగాల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన మహిళలకు, సామాజిక సేవకులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శాలువాలు క ప్పి ప్రశంసపత్రాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ కార్యాలయ ఇంచార్జ్ ఆర్జేసీకృష్ణ కార్పొరేటర్లు పోట్ల శశికళ, కొత్తపల్లి నీరజ, లక్ష్మీసుజాత తదితరులు పాల్గొన్నారు.



జిల్లా టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ తినిపిస్తున్న మంత్రి పువ్వాడ

## మహిళల్లో పోరాట పటిమ ఎక్కువ

▸▸ రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంటౌన్,మార్చి8: మహిళల్లోనే నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమ ఎక్కువని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా టీఆర్ఎస్ కార్యాలయంలో, ఎస్ఆర్&బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. జిల్లా టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మహిళా సాధికార విభాగంచ ఐక్యూ, ఏసీ-తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కే.ఎస్.ఎస్. రత్నప్రసాద్ అధ్యక్షతను జరిగి కార్యక్రమంలో శ్రీరామభక్త గెంటేల నారాయణరావు స్మారక విశిష్ట మహిళా పురస్కారం పొందిన 13 మందికి పురస్కారాలు అందచేశారు. అలాగే వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మాతృమూర్తులను సన్మానించారు. తొలిసారి మహిళా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే నన్నారు. ఒంటరి మహిళలకు పింఛన్ ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు అత్యధిక రిజర్వేషన్లు అమలు చేస్తున్నది ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వమే నన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మహిళా సాధికార విభాగం సమన్వయ కర్త పీ.అనిత, అనురాధ, మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జీ. పద్మావతి, తెలుగు విభాగం అధ్యక్షుడు డాక్టర్. జీ. రమేష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఉద్యోగ నియామకాల్లోనూ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు రాణించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు, సామాజిక సేవకులు తదితర రంగాల్లోని మహిళలను శాలువలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి లక్ష్మి నారాయణ, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఇంచార్జి ఆర్‌జెసి కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్, మహిళా ఉద్యోగులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

